# పట్టేశాం!

## చందుసోంబాబు

పెళ్లయిన మొదటి రాత్రి శోభనం గదిలో గోపాలకృష్ణ కొత్త పెళ్లాన్ని.

"శారూ" అని పిలిచాడు 'శారూ' అసలు పేరు శారద.

శారూ తెలుగు సినిమాలోని శోభనం పెళ్లి కూతుర్లా ప్రాతివ్రత్యాన్ని కురిపించేస్తూ అతని కాళ్లపైన పడిపోయింది.

పెళ్లాం వినయ విధేయతలకి గోపాలకృష్ణ హృదయం బంగాళాఖాతంలా పొంగిపోయింది

మెల్లగా వంగి ఆమె భుజాలపైన చేతుల్ని వేశాడు

'శారూ'ది పల్లెటూరు పాలు, నెయ్యి, మీగడాలలో పెరిగిన జబ్బ పుష్టిగల శరీరం అయితే పట్టుకుంటే బూరగదూదలా. టర్కీ కోడిలా వుంటుంది శారూ శరీరం.

శారూ తలెత్తి అతని కళ్లలోకి చూసింది.

శారూని లేవనెత్తి గుండెలకి అదుముకున్నాడు గోపాలకృష్ణ.

ఆమె బరువైన వక్షస్థలం అతని గుండెలకి ఇండియా రబ్బర్‌లా తగిలి వళ్లు కంపించింది.

"శారూ" అన్నాడు వణుకుతున్న గొంతుతో.

శారద అతని వణుకు చూసి కంగారుపడింది కొత్త మొగుడికి మొదటిరాత్రే జ్వరంగానీ వచ్చిందా అని భయపడింది. అతని నుదురుపైన చెయ్యివేసి చూసింది. ఆమె చేతికి వెచ్చగా తగిలింది గోపాలకృష్ణ నుదురు.

"అయ్యో జ్వరమా?" అని అంది శారు

పెళ్ళి చూపులప్పుడుగానీ, నిశ్చితార్థమప్పుడుగానీ ఆ తరికి పెళ్ళిజరిగినప్పుడుగాని శారు అతనితో మాట్లాడి ఎరుగదు తొలిరాత్రి తొలిసారిగా భర్తని ఆమె అడిగిన మొదటిమాట అదే.

గోపాలకృష్ణకి ఆమె గొంతు తన అభిమాన నటి రమ్యాప్రభ గొంతులా అనిపించింది

"అవును శారూ. జ్వరమే, ఇది ప్రేమ జ్వరం ఈ జ్వరానికి మందుకోసమే నిన్ను పెళ్ళి చేసుకొంది" అంటూ ఆమె గెడ్డంపైన ముద్దుపెట్టుకున్నాడు.

ఫలానా సినిమాలో శోభనం సీనులో ఫలానా హీరోయిన్ లాగే ముద్దు పెట్టుకుంటాడని చెప్పాడు శారూకి.

"ఛీ పాడు" అంది శారు

ఛీ పాడు అనకూడదు ఇంకోసారి ముద్దు పెట్టుకోరూ? అని అడగాలి అని చెప్పాడు గోపాలకృష్ణ శారూకి

శారూ సిగ్గుపడింది

శారూ సిగ్గుపడి మరింత బాపున్నదనుకున్నాడు గోపాలకృష్ణ.

శారూ అతని పక్కలో పడుకుని అతని మొహంలోకి అమాయకంగా చూస్తూ అడిగింది

'ఏమండీ, మీరు హైదరాబాదులో ఉద్యోగ చేస్తున్నారుకదా! నేను పల్లెటూరుదాని నేను మీకు నిజంగా నచ్చానా?

నువ్వు బోలెడంత అందంగా వుంటావు. నీకు తెలీదులే ఊహూ... అలా కాదు ఇలా... ఇటు తిరుగు అన్నాడు.

"హైదరాబాదు బాగుంటుందా?" అడిగింది శారూ కొంచెం జరిగి

"బోలెడంత బాగుంటుంది. కొంచెం...దగ్గరగా...ఉ..."

"ఏమండీ! అక్కడందరూ హిందీలో మాట్లాడతారట. నాకు హిందీరాదుగా?"

"రాకపోయినా పరవాలేదు నాకు తెలుగొచ్చుగా ఎంచక్కా నాతో మాట్లాడుదువుగానీ... చూడూ... ఈ హుక్స్..."

"నాకు జూ చూపిస్తారా?" అడిగింది

"చూపిస్తాను. అరే కొత్త జాకెట్ చిరిగిపోయింది ప్చ్..."

"జూలో ఏముంటాయండీ"

"కోతులు... అబ్బే... ఇదెందుకు అడ్డు."

"ఏమండీ గండిపేట...

"దగ్గర కొచ్చేశాం గండిపేట చూపించకదూ... కుగుతా గండిపేట... చాలా బావుం..."

"అబ్బ ఏమిటిది?"

"పట్టిడాం" చెప్పాడు గోపాలకృష్ణ

–శారూ నవ్వింది పకపకా నవ్వింది. అలసిపోయేవరకూ గోపాలకృష్ణ శారూని తడుముతూనే వున్నాడు

"అలా పడుకున్నారే. కాళ్లు నొప్పిగా వున్నాయా?" అడిగింది శారూ

"అవును. కథ అయిపోయాక కాళ్లునొప్పెడతాయి. గొంతు ఆరిపోతుంది" అని చెప్పాడు

శారూ పాలగ్లాసుతీసి అందించిందతనికి.

గోపాలకృష్ణ సగం తాగి మిగిలినవి ఆమెని తాగమన్నాడు ఆమె తాగేసింది. గోపాలకృష్ణ చాలా ఆనందపడ్డాడు, తనకి అనుకూలవతిఅయిన భార్య దొరికిందనే మురిసిపోయాడు. పొంగిపోయాడు.

శారూ లేచి కూర్చుంది

"ఏం కావాలి?" అడిగాడు.

"మిమ్మల్ని ఓమాట అడగనా?"

"అడుగు"

'పెళ్ళికి మీరెందుకు సూటుకొనుక్కోలేదు" అడిగింది శారూ.

"ఓస్ అదా! చూడు శారూ నేను చేసేది గుమాస్తా ఉద్యోగం. గుమాస్తాగాడి వేషంలో సూటు వేసుకొంటే నవ్విపోతారు. అందుకని డబ్బువేస్టని కొనుక్కోలేదు"

**ఆ రోజు నాల్గుగంటలనుంచే భర్తకోసం ఎదురుచూడ్డం మొదలుపెట్టింది. కానీ భర్త ఈమధ్య ఎనిమిదిదాటితేగానీ ఇంటికిరావడంలేదు. అడిగితే ఆఫీసులో పనివుందన్నాడు. అలా కష్టపడితేనే ఆఫీసర్నవుతానని చెప్పాడు.**

"మానాన్న కట్నం ఇచ్చేడుగా!" అమాయకంగా అడిగింది.

"ఓ బ్రహ్మాండంగా ఇచ్చేడు ఇరవై వేలు. అందులో మూడువేలు పెళ్ళికూతురు చీరలకి, అయిదువేలు నగలకి, నాలుగువేలు మావాళ్ళ బట్టలకి, ఇంటి సున్నాలకి వెయ్యి. డిన్నర్‌కి మూడువేలు, బాండ్‌గాళ్ళకి వెయ్యి. పురోహితుడికి, షామియానా, పర్నిచర్, తప్పేలు, కంచాలు, మంచాలు అద్దెకి తెచ్చినందుకో వెయ్యి. నా చిల్లర ఖాకీలో రెండువేలు... మొత్తం ఇరవై వేలూ సమర్పయామి. అంటే ఇక కేవలం మనం మన జీతంపైన ఆధారపడాలి. తెలిసిందా!" అన్నాడు.

తెలిసిందన్నట్టుగా తలవూపింది శారూ. కానీ ఏదో అసంతృప్తి ఆమెని ఆవహించింది.

"అలా అయిపోయావే శారూ?" అడిగాడు

"నాకు సూటంటే ఇష్టం. పెళ్ళిలో మిమ్మల్ని సూటులో చూడాలనుకొన్నాను" అంది శారూ

"నాకు ప్రమోషన్ వచ్చినప్పుడు కుట్టించుకొంటాను. దాని సంగతి ప్రస్తుతానికి మరచిపో డియర్ శారూ" అంటూ ఆమె ముక్కుని పట్టుకుని ఆడించాడు గోపాలకృష్ణ.

పోనీలే భర్త ఆఫీసరైన తర్వాత సూటు కొనుక్కుంటాడని సరిపెట్టుకుంది శారూ.

బోలెడన్ని కలలు కంటూ గోపాలకృష్ణతో హైదరాబాదుకి కాపురానికొచ్చింది శారూ. మట్టి రోడ్లు, కంకర రోడ్లు తప్ప తెలీని శారూకి హైదరాబాదు ఇంద్రలోకంలా కనబడింది. హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్న తన మొగుడు చాలా గొప్పవాడనిపించిందామెకి

నగరంలో కాలుమోపిన వారంలోనే శారూకి గోపాలకృష్ణ చార్మినార్, మ్యూజియం, గండిపేట, జూ, టాంక్‌బండ్, బిర్లామందిర్, ఇందిరాపార్కు చూపించాడు. వాటిగురించి భర్త తనకి వివరించి చెబుతూంటే అవన్నీ గోపాలకృష్ణ సొంతమైనవన్నట్లుగా విన్నది శారూ.

పెళ్ళయిన నెలా పదిహేనురోజుల్లోనూ భార్యని పూర్తిగా చదివేశాడు గోపాలకృష్ణ.

శారూని 'ఉత్తమ అమాయకురాలు'గా నిర్ణయించాడు

ఉదయం లేచి బెడ్ కాఫీ ఇచ్చి నిద్రలేపి, వంటచేసి పెట్టి ఆఫీసుకి భర్తని పంపడం, సాయంత్రం తను వచ్చేవరకూ ఎదురుచూడ్డం తను తెచ్చే మల్లెపూలు పెట్టుకుని భోజనంచేసి భర్తతోపాటు పడుకోవడం, ఏ వారానికో ఓ సినిమా... భర్త ఆఫీసుకెళ్ళినప్పుడు పక్క క్వార్టర్‌లోని బామ్మగారితో ముచ్చట్లు పెట్టుకోవడం... ఇదీ ఆమె ప్రపంచం




కాలనీ గేటుదగ్గర వున్న షావుకారు కొట్లో భార్యని పరిచయం చేశాడు గోపాలకృష్ణ. ఇంట్లోకి కావల్సిన వస్తువులన్నీ శారూనే వెళ్ళి తెచ్చుకుంటుంది. అలాగే బట్టలకొట్టు మల్లన్నని కూడా చూపించాడు. ఆ కొట్టూ గేటుదగ్గరే వుంది.

తండ్రి ఇరవై వేలు పోస్తే పోశాడుగానీ మంచి మొగుడు దొరికాడని పొంగిపోయింది శారూ. కానీ ఆ ఇరవై వేలు బేండ్‌మేళం ఖర్చులకి కూడా చాల్లేదని భర్త చెప్పిన మాటలు గుర్తుకొచ్చి, తన తండ్రి ఇంకో పదివేలిస్తే బాగుండేదని అనుకుంది

షావుకారు కొట్టుకి వెళ్ళినప్పుడు రోడ్డుమీద స్కూటర్లపైన పోయే జంటలని చూసి తన భర్తకీ ఓ స్కూటరుంటే ఎంత బాగుండునని అనుకుంది. తను కూడా వెనక కూర్చుని భర్త నడుంచుట్టూ చెయ్యి వేసి కూర్చోవాలని కలలుకంది. బట్టల కొట్టు మల్లన్న కొడుకు వెంకటేశం కూడా స్కూటర్ పైన 'ఝాం'మని పోతూంటాడు.

ఆరోజు నాలుగ్గంటలనుంచే భర్తకోసం ఎదురుచూడ్డం మొదలుపెట్టింది. కానీ భర్త తొమ్మిది ఎనిమిది దాటితేగానీ ఇంటికి రావడంలేదు. అడిగితే ఆఫీసులో పని వుందన్నాడు. అలా కష్టపడి పని చేస్తేనే ఆఫీసర్నవుతానని చెప్పాడు.

గోపాలకృష్ణ ఆఫీసరు ఎప్పుడవుతాడో? శారూ రోజులు లెక్కపెట్టుకుంటోంది.

గోపాలకృష్ణ తొమ్మిది గంటలకి పేకాటనుంచి లేచి ఇంటికొచ్చాడు.

ఇంత ఆలస్యం అయిందే?" అడిగింది శారూ.

"ఖైరతాబాదు దగ్గర పెద్ద వాన. అందుకని ఆలస్యం అయింది" చెప్పాడు.

"మరి ఇక్కడ రాలేదే వాన!" ఆశ్చర్యంగా అడిగింది.

"అదే హైదరాబాదు గొప్పతనం శారూ! చూడు, మన గుమ్మంలో వాన కురుస్తుంటే పక్కన బామ్మగారింటి దగ్గర బోలెడంత ఎండ కాస్తుంది" అని చెప్పాడు.

శారూ కళ్ళు పెద్దవిచేసి చూసింది. హైదరాబాదు 'మహిమ'కి ఆశ్చర్యపోయింది శారూ.

"ఇంకా నయం వానలో తడిసివచ్చేరు కాదు. జలుబు చేసేది!" అంది శారూ.

గోపాలకృష్ణ నవ్వుకుంటూ లోపలికి నడిచాడు.

స్నానంచేసి భోజనం పూర్తిచేసి గదిలో కల్చరల్ ప్రోగ్రాం కోసం ఎదురుచూస్తూ కూర్చున్నాడు గోపాలకృష్ణ. శారూ ఇంటిపనిలో వుంది.

"శారూ, కల్చరల్ ప్రోగ్రాంకి టైం అయింది రా" అని కేకేశాడు. శారూకి కూడా దినచర్య మొత్తంలోకి కల్చరల్ ప్రోగ్రాం బాగా నచ్చింది ఖర్చులేని పని. కాకపోతే ఆ ప్రోగ్రాం తర్వాత గోపాలకృష్ణకి కాళ్ళు నొప్పి. అతను నిద్రలోకి జారిపోయే వరకూ కాళ్ళొత్తడం కూడా ఓ భాగం ఆ ప్రోగ్రాంలో శారూకి.

"ఏమండీ మనం స్కూటర్ కొనుక్కుందామా?" అడిగింది.

గోపాలకృష్ణ ఆశ్చర్యంగా చూసేడు. ఆమె అమాయక మొహం చూసి నవ్వేసి.

"ఛీ వెధవ స్కూటరేంటి శారూ. కారో, రైలో కొందాం" అన్నాడు.

"అయితే కొనండి" అంది.

"మనం ఆఫీసరయినాక" ఆమెని దగ్గరకు తీసుకుంటూ చెప్పాడు.

"అవును. అదీ నిజమే" అనుకొంది శారూ. శారూకి మర్నాడు సినిమాకి తీసుకెళ్తానని రెడీగా వుండమని చెప్పి వెళ్లాడు గోపాలకృష్ణ.

అయితే అనుకోకుండా డి.ఎ. ఎరియర్స్ రావడంతో పేకాట అడ్డకేసి నడిచాడు. ఎప్పుడు లేంది హాండ్ రియిజ్ అయి అయిదొందలు గెలిచాడు గోపాలకృష్ణ. అతనింటికి వచ్చేసరికి ఏడుస్తూ కూర్చుని వుంది శారు.

అతనికి జాలేసింది.

"సారీ శారూ. పాపం దారిలో..."

శారూ కళ్ళు పెద్దవి చేసి చూసింది.

"ఊ దారిలో..." అడిగింది.

"ఓ ముసలమ్మ దారి తప్పిపోయి కనబడింది"

"అప్పుడు మీరేం చేశారు?" ఆశ్చర్యంగా అడిగింది.

"వంటిపైన బోలెడన్ని నగలున్నాయి. పాపం ఆమెనలా వదిలేస్తే ఏ దొంగ ముండాకొడుకో హత్య చేస్తాడని భయపడి..."

"అమ్మో. మరి మీరేం చేశారు?" అడిగింది.

"ఇక తప్పేదేముంది శారూ. మనిషిగా పుట్టినందుకు ఏవో నాలుగైనా మంచిపనులు చేయాలి గదా! అందుకని ఆమెని జాగ్రత్తగా ఇంటిదగ్గర దింపి వచ్చాను" అని చెప్పాడు.

"పోనీలెండి. వెధవ సినిమా పోతేపోయింది. కానీ ఓ మంచిపని చేసి వచ్చారు" అంది శారూ తృప్తిగా.

గోపాలకృష్ణ గుండెలనిండా గాలి పీల్చుకొన్నాడు.

మర్నాడు బామ్మగారితో మాట్లాడుతున్నప్పుడు భర్త గురించి చెప్పింది శారూ. ఖైరతాబాదులో వాన గురించి, ముసలమ్మ దారి తప్పిపోవడం గురించీను.

అంతా విని బామ్మగారు బుగ్గలు నొక్కుకొంది.

"ఎంత విడ్డూరమే తల్లీ. నువ్వెంత వెర్రిదానివైతే మాత్రం ఇన్ని అబద్దాలా?" అంది.

"అబద్దాలా!" ఆశ్చర్యంగా చూసింది శారూ



## స్వాతంత్ర్యం

"ఏమండోయ్! ఈ వార్త విన్నారా! ఆడవారి కన్నా మగవారే ఎక్కువ కాలం జీవిస్తున్నారట పత్రికలో రాశారు..." అంది అంబిక గోవిందరావుతో.

"చావడానికూడా స్వాతంత్ర్యం ఇవ్వకపోతే ఏం చేస్తారు?" అన్నాడు గోవిందరావు.

-వి. కృష్ణవేణి (చిత్తూరు)

(పోటీ (భార్య-భర్త లో సాధారణ ప్రచురణకు స్వీకరించిన జోకు)

"అవునే అమ్మాయి. నీ మొగుడు పేరుకే కాదు నిజంగానే గోపాలకృష్ణుడే. నీకు చెప్పడమెందుకని వూరుకొన్నాను. మొన్న పనిమీద నేను కోటీ వెళ్లాను. కోటీలో చూశాను. ఎవత్తో ముండ మూతికి రంగు వేసుకుని చంకలు కనబడే జాకెట్టు వేసుకొన్న దాన్ని రిక్షాలో ఎక్కించుకుని తగుదునమ్మా అని పోతున్నాడు. నీ సంసారంలో రాళ్లెయ్యడం దేనికని వూరుకొన్నాను. ఇకనన్నా నువ్వు కాస్త జాగ్రత్తపడవే తల్లీ!" అంది. దానితో శారూ అయోమయ పరిస్థితిలో పడిపోయింది.

భర్త వచ్చేక నిలదీసి అడగాలని నిశ్చయించుకుంది. బామ్మగారి మాటల్ని నమ్మాలో నమ్మకూడదో కూడా శారూకి అర్థంకాలేదు. తన మొగుడు గొప్ప బుద్ధిమంతుడని, తనని ఎంతో ఇదిగా చూసుకుంటున్నాడని శారూ నమ్మకం.

ఆ సాయంత్రం వరకూ ఏమీ తోచలేదు శారూకి.

సాయంత్రం ఆరు గంటలకే ఇంటికి వచ్చేశాడు గోపాలకృష్ణ. అతని చేతిలో ఏదో పాకెట్ వుంది.

కాఫీ కప్పు అందిస్తూ

"ఏమండీ మీరు మూతికి రంగేసుకున్న అమ్మాయితో షికార్లు తిరుగుతున్నారా?" అడిగింది.

భార్య అంత సూటిగా అడిగేసరికి గోపాలకృష్ణ ఖంగుతిన్నాడు.

"ఎవరు చెప్పారు నీకు?" ఆశ్చర్యంగా అడిగాడు.


"ఎవరు చెబితే ఏం. మీరు చంకలదాకా జాకెట్ వేసుకున్న దానితో రిక్షా ఎక్కారా లేదా?"

ఆ గొంతులో జాలి...

"ఎక్కాను" చెప్పాడు గోపాలకృష్ణ.

అనర్థం

—నియంత



"ఎందుకెక్కా రః"

గోపాలకృష్ణ సీను సీరియస్ కాకుండా జాగ్రత్తగా ఆలోచించి కారూ గెడ్డం పట్టుకుని చెప్పాడు.

"కారూ! నా జీతం వట్టి ఏడొందలు. ఇంటి అద్దె రెండొందలు. పాలకి వంద. బియ్యం కూరలు రెండొందలు. ట్రాన్స్‌పోర్ట్ యాభై. కిరాణా షాపులో యచ్చాలు మూడొందలు...అంటే ఇక్కడికే జీతాన్ని మించి పోయినయి. అవునాః"

"అవును".

"అందుకే నేను ఆ బంగారు పిచికతో స్నేహం చేస్తున్నాను" చెప్పాడు.

"దేనికిః" అమాయకంగా అడిగింది కారూ.

"పాపం ఆమెకి బోలెడంత డబ్బుంది. ఆ డబ్బుని ఏం చేసుకోవాలో తెలీదు పాపం. మా ఆఫీసులోనే సరదాగా పనిచేస్తోంది. స్నేహితులంటే ఆమెకి బోలెడంత ఇష్టం అలా రిక్షాలో ఆమెతో పాటుగా ఎక్కి ఏ సినిమాకో, హోటలుకో వెళ్ళామనుకో—ఆమెకిష్టం ప్రతిఫలంగా నా అవసరాలకి నాకు డబ్బుఇస్తుంది".

"డబ్బు ఇస్తుందాః"

"అవునుమరి! రేపు నీ పుట్టినరోజని చెబితే వెంటనే అయిదొందలు ఇచ్చింది. ఆ డబ్బుతోనే ఈ చీర నీ పుట్టినరోజుకని తెచ్చాను" అని చెప్పాడు.

నిజానికి ఆ డబ్బు క్రితంరోజు భర్త పేకాటలో గెలిచాడన్న సంగతి కారూకి తెలీదు.

అయితే కారూ పరిస్థితి వేరు. తనకే గుర్తు లేని తన పుట్టినరోజుని గుర్తుపెట్టుకుని అందమైన చీర తీసుకొచ్చిన భర్తమాటల్ని నమ్మకుండా ఎలా వుంటుంది.

"పాపం ఆ అమ్మాయి చాలా మంచిదనుకుంటాను" అంది కారూ.

"నిజంగా కారూ, ఆమె...అదే మిస్. ఖాను చాలా మంచిది" అన్నాడు.

కారూ నవ్వింది.

"ఆ బామ్మగారెప్పుడూ ఇంతే! నన్నూరికే కంగారుపెట్టేసింది".

"నువ్వెవరి మాటలూ నమ్మకు కారూ. నేనేం చేసినా నీ కోసమేగాః" అన్నాడు.

"అవును" అంది కారూ.

తన సమస్య-తన రంకుకథ ఇంత సులభంగా విడిపోయినందుకు గుర్తుకొచ్చిన దేవుడినల్లా మెచ్చుకున్నాడు గోపాలకృష్ణ.

మూడు రోజుల తర్వాత గోపాలకృష్ణ ఇంటికొచ్చేసరికి బట్టల కొట్టు మల్లన్న కొడుకు వెంకటేశం మెట్లుదిగుతూ ఎదురొచ్చాడు గోపాలకృష్ణకి.

గోపాలకృష్ణని చూడగనట్లుగానే వెళ్ళిపోయాడు వెంకటేశం.

గోపాలకృష్ణ లోపలకి అడుగు పెట్టడమే తడవుగా కారూ ఆనందంగా అతనికి ఎదురొచ్చింది.

"ఏమండీ మీకోసం నేను ఏమితెచ్చానో చూశారాః" అంది.

కారూ చేతుల్లో సూటు...

"ఇది...ఇది..." అయోమయంగా అడిగాడు గోపాలకృష్ణ.

"వెంకటేశానికి చెబితే తెచ్చాడు. పైసాఖర్చు లేదు. టట్టడాం! అంతే!" చెపుతోంది కారూ.

గోపాలకృష్ణకి ఆమె మాటలు వినబడ్డంలేదు. కాళ్ళకింద భూమి కదులుతున్నట్లుగా వుంది. నిలువునా కుర్చీలో కూలబడిపోయాడు. ❋


# ది సౌత్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ అండ్ మైన్ సర్వేయింగ్

S.I.M.S. A.P.

తుమ్మరివీధి, గూడూరు - నెల్లూరు జిల్లా (ఆం.ప్ర.) PHONES: 354, 431

1983–84 సం॥ అడ్మిషన్స్ ప్రారంభం

**NO UNEMPLOYMENT PROBLEM**

| వ.సం. | కోర్సు వివరములు | వయస్సు | కాలపరిమితి | విద్యార్హత | మీడియం |
|---|---|---|---|---|---|
| 1. | మైన్ సర్వేయర్ సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ | 18 సం॥లు | 2 years | INTER-M.P.C. | ఇంగ్లీష్ |
| 2. | సెకండ్‌క్లాస్ మైన్ మేనేజర సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ | 18 సం॥లు | 3 years | INTER / FOREMAN | ఇంగ్లీష్ |
| 3. | మైన్ ఫోర్‌మెన్ సర్టిఫికేట్ ఆఫ్ కాంపిటెన్సీ | 18 సం॥లు | 2 years | S.S.C. | తెలుగు/ ఇంగ్లీష్ |

★ పై పరీక్షలు పాసయినవారు ఎవరునూ ఇంతవరకు నిరుద్యోగులుగా లేరు.

★ పై కోర్సులు నడుపుటలో మా సంస్థ ఇండియాలోకెల్లా ప్రధానమైనది.

★ పై పరీక్షలు సెంట్రల్ గవర్నమెంట్ Boad of Mining Examinations వారిచే జరుపబడును.

పూర్తి వివరములకు రు. 5 లు ఎం. ఒ. చేయండి.

NOTE: పై 1, 2 కోర్సులకు Entrance Examination కలదు

PRINCIPAL